Thursday, February 04, 2016

తెలుగు టైమ్స్

# మహాత్మునికి డాలస్ ప్రముఖుల నివాళి

**Published On:04-02-2016**



మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని డాలస్‌లో నెలకొల్పిన మహాత్మాగాంధీ స్మారక స్థూపం వద్ద తెలుగు ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. తానా మాజీ అధ్యక్షుడు మహాత్మాగాంధీ మెమోరియల్ పె్రసిడెంట్ ప్రసాద్ తోటకూర ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మహ్మాతుని ఆశయాలను పాటించడమే ఆయనకు మనమిచ్చే నివాళి అని చెప్పారు. కాల్వ రావు, కో చైర్మన్ తయ్యబ్ కుంద్ వాలా, మొగిలి షబ్బమ్, డా. విశ్వనాథం, రాహుల్, పి. గోపాల్ తదితరులతోపాటు తెలుగువాళ్ళు పాల్గొన్నారు.